


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

గురువారం 5 ఫిబ్రవరి 2026 6 పేజీలు




### అవినీతిపై బిజెపి నాయకులకు

# మాట్లాడే హక్కు లేదు

### - కామారెడ్డి మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం

### - ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల రోడ్డులో గల కింగ్స్ కన్వెన్షన్ హాల్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ ఎన్నికల వ్యూహరచన సదస్సు అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ,రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే 49 వార్డుల అభ్యర్థులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణ సమగ్ర అభివృద్ధికి సంబంధించిన ప్రత్యేక మేనిఫెస్టోను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ అభివృద్ధియే కాంగ్రెస్ నినాదం మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి మంత్రంతోనే ప్రజల ముందుకు వెళ్తుందని షబ్బీర్ అలీ స్పష్టం(మిగతా 2లో)



### ఎన్నికల ఏర్పాట్లపై

# అధికారులతో కలెక్టర్ సమీక్ష



**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులతో బుధవారం సమీక్ష జరిపారు. నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, డిస్ట్రిబ్యూషన్, పోలింగ్ ఏర్పాట్ల గురించి కమిషనర్ దిలీప్ కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు (మిగతా 2లో)

## అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి

### - అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ మధుమోహన్, విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి** 2లో



## అక్రమాలకు తావులేని స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యం

### - ఎస్పీ రాజేష్ చంద్ర..

**సూర్య బాన్సువాడ.**

మున్సిపల్ ఎన్నికలను పూర్తిస్థాయి పార దర్శకతతో, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా పోలీస్ శాఖ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర ఐపీఎస్ స్పష్టం చేశారు. ఎన్నికల సన్నద్ధతపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించిన ఎస్పీ బాన్సువాడ, బిచ్కుంద పోలీస్ స్టేషన్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం డీఎస్పీ, సీఐలు.తో సమావేశమై ఎన్నికల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి ఓటరు ఎటువంటి భయాలు, ప్రలో భాలు లేకుండా (మిగతా 2లో)









# అవినీతిపై బిజెపి నాయకులకు మాట్లాడే హక్కు లేదు

(మొదటి పేజి తరువాయి)

చేశారు. రెండు సంవత్సరాలు నుండి ప్రజల్లో కనపడని ఎశ్రీఖ మరియు ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి కరప్షన్ గురించి మాట్లాడుతున్నారు . దయచేసి మీరు ముందు రైతుల రక్తము చెమటతో రూపాయి రూపాయి కూడా వేసి తమ పిల్లల చదువు కోసం భూము లు కొంటే ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ భూములు అరోరా కాలేజీకి ధారా దత్తం చేసింది ఎవరు అది చెప్పండి కాంగ్రెస్ పార్టీ ఎశ్రీఎ టికెట్ ఇస్తే అమ్ముకుంది ఎవరు ఇవి కరప్షన్ లుకాదా ప్రజలకు దీనిపై సమాధానం చెప్పాలిమళ్లీ ఎన్నికలు రాగానే ప్రజల ముందుకు వస్తున్నారుగత ప్రభుత్వాల హయాంలో కామారెడ్డి పట్టణం ఎదుర్కొన్న నిర్లక్ష్యానికి స్వస్తి పలికి, రాబోయే కాలంలో అద్భుతమైన మౌలిక సదుపాయాలతో పట్టణ రూపురేఖలు మారుస్తాం అని హామీ ఇస్తున్న అన్నారు.వార్డుల వారీగా అభ్యర్థులు అనుసరించాల్సిన వ్యూహాలపై ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలి అన్నారు.స్థానిక సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి మేనిఫెస్టోలో పొందుపరిచిన అంశాలను ప్రజలకు తెలియజేయాలి కోరారు.క్రమశిక్షణతో, ఐక్యమత్యంతో పనిచేసి 49 వార్డుల్లోనూ విజయం సాధించడమే లక్ష్యంగా పెట్టుకోవాలి. కామారెడ్డి పట్టణానికి అభివృద్ధికి సంబంధించి బ్లూ ప్రింట్ రూపంలో మేనిఫెస్టోలో విడుదల చేస్తున్నాం అంతర్గత రహదారుల విస్తరణ, అత్యాధునిక డ్రైనేజీ వ్యవస్థ.?నీటి సరఫరా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా శుద్ధమైన త్రాగునీటిని నిరంతరాయంగా అందించడం. ఆరోగ్యం,విద్య ప్రభుత్వ ఆసుపత్రుల ఆధునికీక రణ మరియు ప్రభుత్వ పాఠశాలలను 'అమ్మ మోడల్ స్కూల్స్'గా తీర్చిదిద్దడం.ట? ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి పథకం (ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ) వంటి పథకాలను అర్హులందరికీ అందిస్తున్నాంగత పదేళ్లలో పట్టణాన్ని పట్టించుకోని వారు ఇప్పుడు ఓట్ల కోసం వస్తున్నారని, ప్రజలు వారిని నమ్మే స్థితిలో లేరని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని, ప్రజలు అభివృద్ధికి ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు టీపిసిసి జనరల్ సెక్రటరీలు ఇంద్రకరణ్ రెడ్డి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్లరాజు మాజీ మున్సిపల్ చైర్మన్ ఇందుప్రియ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అనంతరెడ్డి, సుతారి రమేష్, భీమ్ రెడ్డి, రమేష్ గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, ముఖ్య కార్యకర్తలు మరియు పట్టణంలోని 49 వార్డులలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందిన శ్రీధర్,శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ...

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పదోన్నతులతో పెరగనున్న బాధ్యత.. రెట్టింపు ఉత్సాహంతో సేవలు అందించాలి ఏఆర్ హెడ్ కానిస్టేబుళు గా పదోన్నతి పొందిన శ్రీధర్, శ్రీనివాస్ రెడ్డిలను అభినందించిన జిల్లా ఎస్పీ... స్వయంగా పదోన్నతి పట్టీలను అలంకరించిన ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర పోలీసు శాఖలో క్రమశిక్షణతో, నిబద్ధతతో విధులు నిర్వహించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ నుండి ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన సిహెచ్. శ్రీధర్ మరియు ఏ. శ్రీనివాస్ రెడ్డి ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు.ఈ సంద ర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన సిబ్బందికి శుభాకాంక్షలు తెలియ జేస్తూ, వారి భుజాలపై పదోన్నతి పట్టీలను స్వయంగా అలంకరించారు. అనంత రం ఎస్పీ మాట్లాడుతూ..పదోన్నతులు పోలీసు శాఖలో మరింత బాధ్యతను పెంచుతాయని, పదోన్నతి పొందిన వారు అదే రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసే వారికి ఎప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందని, ప్రజల రక్షణే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.

# అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని కచ్చితంగా పాటించాలి

## - అవగాహన సదస్సులో అదనపు కలెక్టర్ మధుమోహన్, విక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా బుధవారం కళాభారతి భవన్‌లో పోటీ చేస్తున్న అభ్యర్థుల కోసం నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధుమోహన్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్ ఎన్నికల నిబంధనల పై విస్తృతంగా సూచనలు చేశారు.ఈ సందర్భంగా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన తేదీ నుండి ఫలితాలు ప్రకటించే తేదీ వరకు చేసిన ఎన్నికల ఖర్చులన్నింటినీ ప్రతిరోజూ ఖచ్చితంగా లెక్కలలో నమోదు చేయాలని, రిటర్నింగ్ అధికారి అందజేసిన ఖర్చుల రిజిస్టర్‌లో బిల్లులు, వోచర్లు, రసీదులతో సహా నమోదు చేయాలని సూచించారు. నిర్ణీత తేదీల్లో ఖర్చుల ఖాతాలను వ్యయ పరిశీలకుడు లేదా అధీకృత అధికారికి తనిఖీ కోసం సమర్పించాల్సిందిగా తెలిపారు.ఎన్నికల ప్రచారం కోసం వాహనాల వినియోగం, లౌడ్ స్పీకర్ల ఏర్పాటు, బహిరంగ సభలు, ర్యాలీలు, రోడ్ షోలు, ఊరేగింపులు నిర్వహించేందుకు ముందస్తుగా రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారి నుండి వ్రాతపూర్వక అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా వాహనాలు లేదా లౌడ్ స్పీకర్లు వినియోగిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని,అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్, పోలింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లను నిర్ణీత ఫార్మాట్లలో నియమించుకుని, రిటర్నింగ్ అధికారి ఆమోదం పొందిన తర్వాత మాత్రమే విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ , ఓట్ల లెక్కింపు సమయంలో అధికారులు జారీ చేసే సూచనలు, ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని సూచించారు.మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్‌ను కచ్చితంగా అమలు చేయాలని, ఎటువంటి ప్రలోభాలు, బెదిరింపులు, లంచాలు లేదా ప్రభుత్వ యంత్రాంగం దుర్వినియోగం చేయరాదని అధికారులు స్పష్టం చేశారు. మోడల్ కోడ్ నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించాలని, ఫలితాలు ప్రకటించిన తర్వాత చట్టబద్ధమైన వ్యవధిలోపు ఎన్నికల వ్యయ ఖాతాల తుది లెక్కలను సమర్పించాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలపై ఏవైనా సందేహాలుంటే రిటర్నింగ్ అధికారి లేదా అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో, కామారెడ్డి, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ (రాజు), అకౌంట్స్ విభాగం సిబ్బంది, తహసీల్దార్ కామారెడ్డి లతో పాటు పోటీ చేసే అభ్యర్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజి తరువాయి)



గుర్తుల కేటాయింపు ప్రక్రియ పూర్తయిన నేపథ్యంలో బ్యాలెట్ పేపర్లు, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ గురించి ఆరా తీశారు. గోప్యతను పాటిస్తూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ముద్రణ జరిపించాలని, పోలీసు భద్రత మధ్యన స్ట్రాంగ్ రూమ్ లకు తరలించి జాగ్రత్తగా భద్రపరచాలని ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల ముద్రణ పూర్తయిన మీదట వివరాలు ఎక్కడ కూడా బయటకు వెల్లడి కాకుండా చూడాలని, ప్రింటింగ్ ప్రెస్ నిర్వాహకులు ముద్రణ అనంతరం సాఫ్ట్ కాపీలను పూర్తిస్థాయిలో హార్డ్ డిస్క్ నుండి కూడా తొలగించేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో నిబంధనలను ఉల్లంఘించే వారిపై ఎన్నికల సంఘం క్రిమినల్ చర్యలు చేపడుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని బ్యాలెట్ పత్రాల ముద్రణ విషయంలో ఎంతో అప్రమత్తతో వ్యవహరించాలని అన్నారు. కాగా, పోలింగ్ కేంద్రాలలో కనీస సదుపాయాలను మరోమారు క్షేత్రస్థాయిలో సరిచూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు అదనంగా పోలింగ్ సిబ్బందిని కేటాయిస్తున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ జరిపిస్తున్నామని కలెక్టర్ వెల్లడించారు. పోలింగ్ ముగిసిన వెంటనే గట్టి బందోబస్తు మధ్యన బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ సెంటర్ కు తరలించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఎలాంటి తప్పిదాలు, లోటుపాట్లకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షలో డీ.ఆర్.డీ.ఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచారంలో దూకుడు పెంచిన కాంగ్రెస్ అభ్యర్థులు..

**సూర్య బాన్సువాడరూరల్**

బాన్సువాడ పట్టణంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన కౌన్సిలర్ అభ్యర్థులు ప్రచారంలో దూకుడు పెంచారు. ఈ నెల మూడో తేదీన బీ ఫారమ్‌లు అందుకున్న అభ్యర్థులు, నాలుగో తేదీ బుధవారం నుంచి ఇంటింటి ప్రచారాన్ని వేగవంతం చేశారు. వార్డుల వారీగా హోరాహోరీగా ప్రచారం సాగిస్తూ, చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సందర్భంగా అభ్యర్థులు మాట్లా డుతూ రాష్ట్ర వ్యవ సాయ సలహాదారులు, బాన్సు వాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే బాన్సువాడ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రస్తావిస్తూ, ఈ ఎన్నికల్లో తమ పార్టీని భారీ మెజార్టీతో గెలిపి స్తారని ధీమా వ్యక్తం చేశారు.11వ వార్డులో గడిమె ల లింగమేశ్వర్, 14వ వార్డులో నార్ల వసంత, 19వ వార్డులో షేక్ అజీమ్, ఏడవ వార్డులో జి. సరిత తదితర కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులు ప్రచారాన్ని ముమ్మరం చేశారు.ఓటర్లు ఎక్కడ కనపడితే అక్కడ వారిని కలుస్తూ ఓటు వేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని వారు తెలిపారు.మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంలో వేగం పెంచగా, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు దూకుడుగా ముందుకు సాగుతున్నారు.





## ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య వేల్పూర్**

సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయకుమార్ గారి ఆదేశాల మేరకు నిజామాబాద్ జిల్లా ప్రెసిడెంట్ బోయిని శ్రీధర్ మరియు పి.ఆర్.ఓ గాదరి లింగం గారి ఆధ్వర్యంలో బుధవారం ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా 2026 సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. నిజమైన భాధితులకు త్వరితగతిన న్యాయం అందించేందుకు కృషి చేయాలన్నారు. అదేవిధంగా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ప్రతినిధులు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అడిగి తెలుసుకుని అభినందించారు. అనంతరం సబ్ కలెక్టర్ గారికి ఎస్. జె. డబ్ల్యూ. హెచ్. ఆర్. సి ప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మండల చైర్మన్ దోమల శ్రీధర్, డిస్ట్రిక్ట్ మెంబర్ షేక్ ముజాహిద్, డిస్ట్రిక్ట్ కల్చరల్ సెల్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు తావులేని స్వేచ్ఛాయుత ఎన్నికలే లక్ష్యం

(మొదటి పేజి తరువాయి)

తన ఓటు హక్కును వినియోగిం చుకునే విధంగా పోలీస్ యంత్రాంగం అంకిత భావంతో పనిచేయాలని అధికారులకు ఆదేశిం చారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా సున్నితమైన ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించాలని డీఎస్పీకి సూచించారు. క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ పోలీస్ సిబ్బందితో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ భద్రతపై నమ్మకాన్ని మరింత పెంపొందించాలని తెలిపారు.ఎన్నికల పారదర్శ కతను భంగం కలిగించే ఏ ప్రయత్నాన్ని సహించేది లేదని హెచ్చరించిన ఎస్పీ, అక్రమ మద్యం విక్ర యం, నగదు పంపిణీ వంటి అక్రమ కార్యకలా పాలపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఆదేశించారు. నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజలందరూ ఎలాంటి ఒత్తిడులకు లొంగకుండా ధైర్యంగా ఓటు వేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు. శాంతియుత, నిష్పక్షపాత మరియు పారదర్శక వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో బందోబస్తు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల విజయవం తానికి తోడ్పడాలని కోరారు.

# ఎల్లారెడ్డి అభివృద్ధికి పట్టం కట్టండి

**- సేవ్ టు ఎల్లారెడ్డి - రెండున్నర సంవత్సరాలు గడిచిన ఎల్లారెడ్డి పట్టణంలో అభివృద్ధి చేసిందేమీ లేదు**

**- జీవోలు ఉంటే తీసుకురా మాట్లాడదాం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సవాల్**

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని ఆయన ఫామ్ హౌస్ లో పత్రికా సమావేశం నిర్వహించారు. పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 12 వార్డులకు కౌన్సిల్ అభ్యర్థులను ఖరారు చేసామని ప్రచారం కూడా కొనసాగిస్తున్నామని రేపు జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ, గెలుపు ఖాయమని భీమా వ్యక్తం చేశారు. పత్రికా సమావేశంలో మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గం ఎప్పుడు వెనుకబడిన ప్రాంతమని అసెంబ్లీలో పలుమార్లు ప్రస్తుత శాసనసభ్యులు మదన్మోహన్ రావు మాట్లాడటం సిగ్గుచేటుగా ఉందని మండిపడ్డారు. అయ్యా మదన్ మోహన్ రావు గతంలో ఉమ్మడి నిజాంబాద్ జిల్లా ఉన్నప్పుడు ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణం ఉన్నదని మున్సిపల్ పట్టణానికి అప్పట్లోనే మై సన్ వకీల్ సాబ్ అనే వ్యక్తి చైర్మన్గా పనిచేశారని ఆ విషయం నీకు గతం తెలువదని తెలుసుకొని మాట్లాడాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయ్యా ఎమ్మెల్యే ఎల్లారెడ్డి కి 120 సంవత్సరాల క్రితమే తాసిల్దార్ కార్యాలయం నిర్మాణం జరిగింది వ్యాపారస్తులు ఎల్లారెడ్డి పట్టణంలో కొన్ని జిల్లాలకు వాళ్ళ వ్యాపారం కొనసాగించే వారిని ముత్యాల వెంకటరామయ్య మరియు పలువురు పేర్లు మాజీ ఎమ్మెల్యే ప్రస్తావించారు. అప్పట్లోనే ఎల్లారెడ్డి పట్టణంలో సినిమా థియేటర్ వ్యాపార సముదాయాలు వంటి అభివృద్ధి కొనసాగిందని అది నీకు తెలియదని ఊరికేనే అసెంబ్లీలో ఎల్లారెడ్డి అంటే గరీబ్ ఎల్లారెడ్డి అని మాట మాటకు చెప్పడం మా ఎల్లారెడ్డి ప్రజలు సుమారు రెండు లక్షల ఓటర్ల సిగ్గు తీస్తున్నావని ఎద్దేవా చేశారు. భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో భారతీయ రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షులు, కల్వకుంట్ల తారక రామారావు మాజీ మంత్రివర్యులు హరీష్ రావు చేతుల మీదుగా ఎల్లారెడ్డి పట్టణంలో ఐదున్నర కోట్ల రూపాయలతో నూతన బస్టాండ్ నిర్మాణం




నిధులు మంజూరు చేసింది మేము కాదన 19 కోట్ల రూపాయలతో ఎల్లారెడ్డి పట్టణంలో సోమరిపేట రోడ్లో 200 రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణం చేపట్టింది బిఆర్ఎస్ పార్టీ కాదా, 30 పడకల ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా సుమారు 20 కోట్ల రూపాయల నిధులతో సమకూర్చి మంజూరు చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా, ఎల్లారెడ్డి పట్టణంలో మూడు కోట్ల రూపాయలతో చిల్డ్రన్ పార్క్ నిర్మాణం చేసింది మేము కాదా, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ఐదు కోట్ల రూపాయలతో నిధులు మంజూరు చేసి అర్ధం తరంగా పనులు చేయలేక అక్కడే అసంపూర్ణంగా ఉన్నది మేము కాదా ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో సెంట్రల్ లైటింగ్ డివైడర్ గల్లీలలో సిసి రోడ్లు వంటి పనులను చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా, అని మండిపడ్డారు. కరోనా కష్టకాలంలో ఎల్లారెడ్డి పట్టణ ప్రజలకు ఎల్లారెడ్డి నుండి మెదక్ వెళ్లే ప్రధాన రహదారి మార్గ మధ్యలో దేవునిపల్లి శివనగర్ వద్ద రెండు బ్రిడ్జి నిర్మాణ పనులు చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా, అని హెచ్చరించారు. నిన్న గాక మొన్న నాలుగు నెలల క్రితం అకాల వర్షాలకు ఎల్లారెడ్డి కామారెడ్డి ప్రధాన రహదారి మార్గమధ్యలో లింగంపల్లి వద్ద వంతెన తెగిపోతే ఇప్పటికి కూడా కనీసం ఒక వంతెన నిర్మాణం చేపట్టలేని, దుస్థితిలో ఉన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తీసుకొచ్చి సంబంధిత శాఖ మంత్రులను తెచ్చి కనువింపు చేసి కనీసం బ్రిడ్జిని కూడా నిర్మాణం చేయలేని పరిస్థితిలో నీ ప్రభుత్వము ఉంది, హానీ మండిపడ్డారు. రైతులకు 1800 మంది రైతులకు ఇంకా మూడు కోట్ల 28 లక్షల రూపాయల బోనస్ సన్న రకం వాటిలకు పడలేదని వెంటనే సన్న రకం వాటిలో పెట్టిన రైతులకు బోనస్ వెయ్యాలని హెచ్చరించారు. ఖరీఫ్ సీజన్లో గత ప్రభుత్వంలో ఇప్పటికే రైతులకు రైతు,బంధు, పథకం డబ్బులు రైతుల ఖాతాలో జమయి అని ఇప్పటికీ పంటలు సాగు చేసి సగం రోజులు అయినప్పటికీ డబ్బులు వేయక మాటలు చెప్పుకుంటూ పూట గడుపుతున్నారని మండిపడ్డారు. ఎల్లారెడ్డి నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు కావాలని వరల్డ్ బ్యాంకు లెటర్ రాసిన మహానుభావుడ అభివృద్ధి ఎక్కడుంది చూపించు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి నేటికీ రెండున్నర సంవత్సరాలు ఏర్పడిన నువ్వు తీసుకొచ్చిన కోట్ల రూపాయలు ఎక్కడున్నాయి అభివృద్ధి ఎక్కడుందో చూపించాలని సవాల్ విసిరారు. ఆటో డ్రైవర్లకు, నెలసరి వేతనం కింద ఆసరా పెన్షన్లు మహిళలకు 4000 రూపాయల పెన్షన్లు మహాలక్ష్మి 2500, కళ్యాణ్ లక్ష్మి తో పాటు తులం బంగారం, విద్యార్థులకు గురుకుల పాఠశాలలో త్రాగునీరు మురుగునీరు వస్తున్నప్పటికీ కనీసం ఒకరోజు కూడా విజిట్ చేయలేని దుస్థితిలో ఉన్న ఎమ్మెల్యే నువ్వని మండిపడ్డారు. ఎల్లారెడ్డి ప్రభుత్వాసుపత్రిలో కోటి రూపాయలతో డయాలసిస్ సెంటర్ ను బస్తి దావకానాలను బిఆర్ఎస్ పార్టీ, ప్రవేశపెట్టిందని అది మరిచి ఫ్లెక్సీ లలో ఫోటోలకు ఫోజులిచ్చుకుంటూ మీరు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు మీరు చేసిన అభివృద్ధి ఏదైనా ఉంటే చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు జనార్దన్ గౌడ్ ఉమ్మడి నిజాంబాద్ జిల్లా మాజీ చైర్మన్ దాఫెదర్ రాజు, ఎల్లారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు జలంధర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు ఆదిమూలం సతీష్ గుప్త మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్త్యల సుజాత , మాజీ సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు, డిసిసి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, టిఆర్ఎస్ జిల్లా నాయకులు శ్రీనివాస్ నాయక్ ,బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు బబ్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ది రామేశ్వర ఆలయ భూముల సర్వే ప్రారంభం


**సూర్య- బిక్కనూర్**

మండల కేంద్ర శివారులోని శ్రీ సిద్ధిరామేశ్వర ఆలయానికి సంబంధించి 1070 సర్వే నంబర్ లో నాలుగు ఎకరాల భూమి ఉండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. సర్వే వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని, ఏడి శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, ఆలయ కార్యనిర్వాహణాధికారి పద్మ శ్రీధర్, జిపిఓ రమేష్, ఆలయ కమిటీ వైస్ చైర్మన్ దయాకర్ రెడ్డి, ఆలయ కమిటీ పునర్నిర్మాణ డైరెక్టర్లు, ఆలయ సిబ్బంది ఉన్నారు. ాణ శ్రీనివాస్, భిక్నూర్ మండల్ సర్వేయర్ ప్రవీణ్ కుమార్, GPO రమేష్ గార్లు సిద్దరమేశ్వర గుడి సర్వేనెంబర్ 1070 కొలవటం జరిగింది.



## ఏడో వార్డ్ అభ్యర్థి మత్తమాల భాగ్యవతికి బీఫామ్ అందజేస్తున్న ఎమ్మెల్యే

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పురపాలక పట్టణంలో పురపాలక చైర్మన్ ఆయన అతను అనేదానిపై సందిగ్ధం రేగుతుంది. నాయకుల్లో మొదలైన గుబులు, అందరికీ పార్టీ తరఫున 12 మంది నాయకులకు బీఫాంలు అందినప్ప టికీ పలువురు నాయకులు పార్టీ బీఫాంలో నేరుగా అందజేసిన ప్పటికీ చైర్మన్ పీఠంపై అతను ఆమెను అనే సందేహం నెలకొల్పు తుంది. ప్రత్యేకంగా బీఫారాలు అందుకున్నప్పటికీ పలువురు నాయకుల్లో ఆందోళన మొదలయ్యింది. యువ నాయకుడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే మదన్ మోహన్ కు ఎల్లవేళలా అందుబాటులో ఉండే యువకుడు మతమాల ప్రశాంత్ గౌడ్ తల్లి మతమాల భాగ్యవతికి బీఫామ్ అందజేసి ఎమ్మెల్యే మదన్మోహన్ కంగ్రాచులేషన్ తెలిపారు ఆమెకు బీఫామ్ అందజేయడంతో పలువురి నాయకుల్లో చైర్మన్ పదవిపై సందిగ్ధం లో పడ్డారు

## మాజీ జడ్పీటిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి కారు తనిఖీచేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. ఎల్లారెడ్డి చెరువు కట్టపై బుధవారం ఎల్లారెడ్డి పోలీసులు వాహనాల తనిఖీలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మన్న గారి మనోహర్‌రెడ్డి ప్రయాణిస్తున్న కారును పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా నగదు సొమ్ము అక్రమ రవాణాను అరికట్టేందుకు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల్లో ఎలాంటి అక్రమ వస్తువులు లభించలేదని స్పష్టం చేశారు.ఎన్నికలు ముగిసే వరకు జిల్లావ్యాప్తంగా ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు పేర్కొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాల పరిశీలన

**సూర్య రాజంపేట**



రాజంపేట మండలంలోని గుడి తండా గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను ఎంపీడీవో బాల కృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుటు ంబాలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సొంత గృహం అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. పనుల్లో ఆలస్యం లేకుండా వేగవంతం చేయాలని సూచించారు.

## స్పెషల్ డ్రైవ్‌లో గుడి తండా జీపీని సందర్శించిన ఎంపీడీఓ

**సూర్య రాజంపేట**



వేసవి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా రాజంపేట మండలం లోని గుడి తండా గ్రామపంచాయతీని బుధవారం ఎంపీడీఓ బాలకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్య లపై సమీక్షించారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేసవిలో నీటి కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈ, గ్రామ పంచాయతీ సెక్రటరీ, మిషన్ భగీరథ హెల్పర్లు, గ్రిడ్ లైన్‌మ్యాన్, సూపర్‌వైజర్ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీడీఓ సూచించారు.

## కల్వర్టు నిర్మాణం ప్రారంభించిన సర్పంచ్

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని ఆరగొండ గ్రామం ఎస్సీ కాలనీలో బుధవారం కల్వర్టు నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ విక్రాంత్ రెడ్డి ప్రారంభించారు. గత కొన్ని రోజులుగా కల్వర్టు శిథిలావస్థకు చేరుకోవడంతో కాలనీవాసులకు, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ విషయాన్ని కాలనీ ప్రజలు సర్పంచ్ దృష్టికి తీసుకురావడంతో, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే స్పందించారు. ప్రజలకు, పశువులకు ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో కొత్త కల్వర్టు నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవి పాలకవర్గ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

## - కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అన్నారు. బుధవారం బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిచ్కుంద మండల కేంద్రంలో ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం నిర్వహించారు ప్రధాన వీధుల గుండా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. బిచ్కుంద మున్సిపాలిటీని అన్ని



రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. బిచ్కుంద మున్సిపాలిటీలో సమస్యలన్నీ తీర్చేందుకు కృషి చేస్తాను అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాము అన్నారు. జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం తాను అహర్నిశలు కష్టపడుతూ నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తున్నాను అని పేర్కొన్నారు, బిచ్కుంద మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జనరల్ అబ్జర్వర్

**సూర్య ఇందూర్**



భీంగల్ మున్సిపాలిటీ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సాధారణ పరిశీలకులు సీహెచ్.సత్యనారాయణ రెడ్డి బుధవారం సందర్శించారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేం దుకు వీలుగా ప్రతి పోలింగ్ స్టేషన్ లో మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్ లను, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాల్ లను సైతం పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. అంతకుముందు భీంగల్ లో ఎస్.ఎస్.టీ బృందాలు నిర్వహిస్తున్న తనిఖీల ప్రక్రియను పరిశీలించారు. అబ్జర్వర్ వెంట మున్సిపల్ కమిషనర్ గంగాధర్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలి

### - మండల వైద్యాధికారి

**సూర్య- బిక్కనూర్**



ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి ఒక్కరూ తగ్గించాలని, మండల వైద్యాధికారి దివ్య సూచించారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన జీవన శైలి మార్పుల వల్ల క్యాన్సర్ ముప్పు మానవాళికి పెను ప్రమాదం పొంచి ఉందని, ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకోవాలని, ప్లాస్టిక్ వస్తువులలో వేడి పదార్థాలను ఉంచవద్దని,పొగాకు ధూమపానం,ఖైని గుట్కా లకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో క్యాన్సర్ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ,సూపర్వైజర్లు సువర్ణ, రాజమణి, ఏఎన్ఎంలు హేమలత, ప్రశాంత్, శ్యామల, మంజుల, మాధవి,యాదమ్మ,స్వరూపపూజ, యశోద ఆయా గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవ జీవనానికి యోగ ఒక అద్భుతం

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా యోగాకు ఎంతో ప్రాముఖ్యతనిస్తుందని కామారెడ్డిలో గత పది సంవత్సరాలుగా యోగా నేర్పిస్తూ అందరికీ సుభరితమైనటువంటి రామ్ రెడ్డి గారు కామారెడ్డి జిల్లా యోగా భవనంలో బుధవారం రోజున 1640వ రోజు ఔషధీయ యజ్ఞసహిత యోగ కామారెడ్డి జిల్లా యోగ భవనంలో జరుపబడినది... ఈ కార్యక్రమంలో యోగ రామ్ రెడ్డి సిద్ధ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తా

**సూర్య భీమ్‌గల్**



తనకి అవకాశం ఇస్తే వార్డును అభివృద్ధి చేస్తానని,చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించాలని 5 వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కర్నె గంగామణి ( గంగయ్య ) కోరారు. బుధవారం ఐదో వార్డు లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్తించారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఒక్కసారి ప్రజా సేవ చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అధికార పార్టీ కి ఓటు వేయడం ద్వారా వార్డు అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. ఐదో వార్డు సభ్యులకు అందుబాటులో ఉండే తనను ఆదరించి, చేతి గుర్తుకు ఓటు వేయాలని కోరారు. వార్డు లో మురికి కాలువలు, సీసీ రోడ్స్, మురికి కాలువల నిర్మాణం, వీధి దీపాల ఏర్పాటు తదితర మౌలిక వసతులు చేస్తానని పేర్కొన్నారు. వార్డు ను బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మానాల మోహన్ రెడ్డి, ఈరవత్రి అనిల్ సహకారంతో వార్డు ను ఆదర్శం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ శ్రేణులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడిఓ

**సూర్య,లింగంపేట్**






మండలంలోని లింగంపేట్, లింగం పల్లి ఖుర్ధు గ్రామంలో బుధువారం ఎంపీడిఓ నరేష్ ఉపాధి హామీ పనులు, ఇందిరమ్మ ఇంటి నిర్మా ణాలను పరిశీలించారు. లింగ ంపేట్ శివారు సుప్పలోని కుంటలో ఫర్కులేషన్ ట్యాంక్ పనులను కూలీలు చేపడుతున్న ఉపాధి హామీ పనులు,లింగంపల్లి శివారులోని మల్లారం చెరు వు క్రింద ఉపాధి కూలీలతో చెప్పట్టుతున్న రైతుల పొలాల్లో పెట్టిన ఇసుక మేటల పనులను అయన పరిశీలించి కూలీలలతో మాట్లాడి మాస్టర్లు పరిశీలించారు.అనంతరం గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి ఇంటి నిర్మా ణాల్లో వేగం పెంచాలని లబ్ధిదారులకు సూచిం చారు.వీరి వెంట ఇందిరమ్మ కమిటీ మెంబెర్ కిరణ్,ఉప సర్పంచ్ సంతోష్ కుమార్, పంచా యతి కార్యదర్శి భవాణి, వార్డ్ మెంబెర్ లక్ష్మణ్,ఉపాధి క్షేత్ర సహాయకులు శంఖర్, లక్ష్మినారాయణ, మేట్ నవీన్,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

**సూర్య మాక్లూర్**



మండలంలోని మామిడిపల్లి గ్రామ శివారులో గల శ్రీ అపురూప వేంకటేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఉదయం శ్రీవారికి ఉత్సవరంభ స్నాపన తిరుమంజనం,అలంకార సేవ, తిరువారదనం,శ్రీవారి దర్శనం,సాయంకాల సమయంలో శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం,విశ్వక్సేన ఆరాధన,వాసుదేవ పుణ్యాహవచనం,రక్షా బంధనం,మృత్స్యంగ్రహణం, అంకురార్పణ,గరుడ పట ఆదివాసము,తీర్ధ ప్రసాద గోష్టి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ అమృతలత,ప్రధాన అర్చకులు కుమార స్వామి,వేద పండితులు శ్రీధర చార్యులు,శ్రవణ్ కుమార్,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల కోసమే సంక్షేమ పథకాలు

**సూర్య మోపాల్**

పేదల కోసమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి పేర్కొన్నారు. మోపాల్ రైతు వేదికలో 104 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేసి మాట్లాడారు. వివిధ గ్రామాల్లో మొదటి విదితలో ఇందిరమ్మ ఇళ్ళు మంజూరై పలు కారణాలతో నిర్మాణాలు చేపట్టని వారికి మళ్లీ అవకాశం కల్పించమన్నారు. ఏఎంసీ ఛైర్మెన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ చెంద్రశేఖర్ గౌడ్, ఎంపీడీవో రాములు నాయక్, తాసిల్దార్ రేఖ నాయక్, ఎంపీవో కిరణ్ కుమార్, హౌసింగ్ ఏఈ శివసాయి, పార్టీ మండలాధ్యక్షుడు సాయి రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాజేష్, సర్పంచులు, ఉప సర్పంచులు, గ్రామ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**సూర్య బాల్కొండ / ముప్కాల్**





ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తుండగా బంటు అశోక్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు అని ఎస్సై కిరణ్ పాల్ అన్నారు. ముప్కాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిన వ్యక్తికి బుధవారం కోర్టు 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించరు అని ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్ బుధవారం తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తుండగా బంటు అశోక్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు.అతనికి కు కౌన్సెలింగ్ నిర్వహించి బుధవారం కోర్టులో హాజరు పరుచుగా ప్రథమ శ్రేణి న్యాయమూర్తి భవ్య శ్రీ 3 రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు ఎస్సై కిరణ్ పాల్ తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారికీ రూ.10 వేలు జరిమానా లేదా జైలు శిక్ష లేదా రెండు కూడా విదించే అవకాశం ఉంది కావున ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలను నడపవద్దని ఎస్సై కిరణ్ పాల్ పేర్కొన్నారు.

## గెలిపిస్తే అభివృధి చేస్తా

### - కొండా గోదావరి

**సూర్య,భీమ్‌గల్**



పువ్వు గుర్తుకు ఓటు వేసి విజయం అందించాలని 5వ వార్డు బీజేపీ బలపరిచిన అభ్యర్థి కొండా గోదావరి కోరారు. బుధవారం 5వ వార్డు లో ఆయన అనుచరులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అవినీతి లేని పాలన కొరకు బీజేపీ నుండి కౌన్సిలర్ గా తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. 5వ వార్డు వ్యక్తిగా కాలనీ సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిగా సమస్యలు పరిష్కారం చేస్తానని అన్నారు. వార్డు లో ఉండే తన కొరకు ప్రజల ఎప్పుడైనా తన ఇంటికి రావొచ్చని అన్నారు. 24 గంటలు అందుబాటులో ఉండే తనను ఆదరించాలని కోరారు. కేంద్రం లో ఉన్న మోడీ పాలన, కేంద్ర పథకాలు, దేశం అభివృద్ధి చెందుతున్న తీరు, ప్రపంచ దేశాల గుర్తింపు తదితర అంశాల గురించి వివరించారు. అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవడం ద్వార సమస్యలు పరిష్కారం అవుతాయని, మీ లో ఒకడిగా గుర్తించి కమలం ( పువ్వు ) గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఆయన వెంట బీజేపీ శ్రేణులు ఉన్నారు.

## బాల రక్షక్ భవనాన్ని సందర్శించిన విద్యార్థులు

**సూర్య- బిక్కనూర్**





మండలంలోని స్థానిక బిటిఎస్ వద్ద ఉన్న తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని దక్షిణ ప్రాంగణ మొదటి సంవత్సర సోషల్ వర్క్ విద్యార్థులు బుధవారం క్షేత్ర పర్యటనలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాల రక్షక్ భవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డి సి పి ఓ స్రవంతి బాల్య వివాహ చట్టం, బాల కార్మికుల నిర్మూలన తదితర అంశాలను విద్యార్థులకు వివరించారు. బాల రక్షక భవన్ లో ఉన్న బాల కార్మికులు, అనాథ పిల్లల వివరాలను విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ క్యాంపస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు

# అవినీతి రహిత సమాజం బిజెపితోనే సాధ్యం

## - కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**






అవినీతి రహిత మున్సిపాలిటీ బీజేపీ తోని సాధ్య మని కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటర మణారెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారం లో భాగంగా బుధవారం రోజున కామారెడ్డి పట్టణంలో పర్యటించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిప ల్ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరించే వారిని కౌన్సిలర్గాగెలిపించాలని కోరారు. గతంలో మున్సిపాలిటీని అవినీతి ఊబిలో పెట్టారని కోట్ల అప్పులు చేసి చేసి ఇప్పుడిప్పుడే మున్సిపాలిటీ అప్పుల నుండి కోరుకుంటున్నారు. గత రెండేళ్లలో మున్సిపాలి టీలో అవినీతి చాలా వరకు తగ్గిందని దానిని పూర్తిగా రూపుమాపడమే బిజెపితోనే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు బిజెపి అభ్యర్థి సుధారాణి రజనీకాంత్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

## -శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు

**సూర్య నిజాంసాగర్**



నిజాంసాగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాము రాథోడ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జుక్కల్ నియోజకవర్గం లోని బిచ్కుంద కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాం తరావు, కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏలె మల్లికార్జున్ ల సమక్షంలో నిజాంసాగర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాము రాథోడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీమ్ ఎల్ కె ఆర్ జుక్కల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు, డిసిసి అధ్యక్షులు మల్లికార్జున్ రాము రాథోడ్ కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాము రాథోడ్ తన జన్మదినాన్ని పార్టీ కార్యాల యంలో జరిపినందుకు, ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుల ఆశీస్సులు పొందినందుకు ఇరువురికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి పటేల్ , కిషోర్ కుమార్, శ్రీను పటేల్, భాస్కర్ రెడ్డి, అజీమ్, ఎల్ కె ఆర్ టీం సభ్యులు, ఎర్రం నవీన్ , రాహుల్, ఆద్నాన్, మహి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ సభ్యులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ విగ్రహ ఏర్పాటుకు ముందుకు వచ్చిన పోచారం భాస్కర్ రెడ్డి

**సూర్య,బీర్కూర్**



చత్రపతి శివాజీ విగ్రహం ఏర్పాటుకు మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ముందుకు వచ్చారు. గ్రామంలోని యువకులు విగ్రహ ఏర్పాటుకు ఇటీవ ల సమావేశం ఏర్పరచుకొని శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవ డానికి దాతలు ముందుకు రావాలని పిలుపుతో గ్రామ యువ కాంగ్రెస్ నాయకుడు శశికాంత్ పోచారం భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లడంతో విగ్రహ ఏర్పాటు కు అయ్యే ఖర్చు తాను బరిస్తానని కాంగ్రెస్ నాయకుడు శశికాంత్ కు చారవాని ద్వారా తెలపడంతో గ్రామంలో శివాజీ విగ్రహ ఏర్పాటుకు మోక్షం కలగనుంది. పోచారం భాస్కర్ రెడ్డి ముందుకు రావడంతో గ్రామం లోని యువత కాంగ్రెస్ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్య

## - ఎస్సై బొజ్జ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**



ఉరివేసుకుని వ్యక్తి మృతి చెంది నట్లు తెలిపారు. ఎస్సై బొజ్జ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం ఎల్లారెడ్డి మండలం వడ్డెర కాలనీకి చెందిన గండికోట మల్లేష్,వయసు (35) సంవత్సరాలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధప డుతూ ఇబ్బందులు ఎదుర్కొంటు న్నాడనీ వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడక పోవడంతో మానసికంగా కుంగిపోయి, జీవితంపై విరక్తి,చెందిఈ నెల 3వ తేదీ రాత్రి సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో, చీరతో ఉరి వేసుకుని మల్లేష్ ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ ఘటనపై మృతుడి తండ్రి గండికోట ఎల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు, కేసు నమోదు చేసినట్లు ఎల్లారెడ్డి, ఎస్ఐ మహేష్ తెలిపారు. మృతునికి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నట్లు ఎస్సై మహేష్ తెలిపారు. మృతుడి శవాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

# భవిష్యత్ భాజపా దే

## -పలు వార్డుల్లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసిన ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్.**



12వ వార్డులో అధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థిని చిన్నుల సుధారాణి రజినీ కాంత్ రావు గెలిపించాలని భగత్ సింగ్ నగర్ లోని ప్రజలను బిజెపి కార్న ర్ మీటింగ్ లో స్థానిక ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి గారు కోరారు, అత్యధిక సీట్లు గెలిచి కామారెడ్డి మున్సిపల్ లో జెండా ఎగరవేస్తామని ప్రతి వార్డు అభివృద్ధి చేస్తామని మీ అభివృద్ధి నా బాధ్యత అంటూ ఈ సందర్భ ంగా ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి 10వ ,11వ, 12వ వార్డులో అభ్యర్థుల తరపున ప్రచారం చేయడం జరిగింది చిన్నోళ్ల సుధారా ణి రజినీకాంత్, రామకృష్ణ కాసర్ల రవీందర్, రాజు పాటిల్, తదితరులు కార్యకర్తలు స్థానిక భగత్ సింగ్ నగర్ విద్యుత్ నగర్, దేవునిపల్లి ప్రజలు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ ఏర్పాటు

## -కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ Help line No +91 99087 12421 మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అదనపు ఎన్నికల అధికారి,అదనపు కలెక్టర్ మధు మోహన్ తెలిపారు. కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ ఫోన్ నెంబర్+91 99087 12421 కు కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని, కంట్రోల్ రూమ్ కు వచ్చే ఫిర్యాదులను వెంటవెంటనే పరిశీలిస్తూ, పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# సేవ చేసే అవకాశం ఇవ్వండి

**సూర్య,భీమ్‌గల్**



తాను కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గా తొమ్మిదో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నట్టు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లెల రాజశ్రీ, మల్లెల లక్ష్మణ్ అన్నారు. తొమ్మిదో వార్డు లోని శివ గల్లీలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడిగా ప్రజల సమస్యలు ఎలా పరి ష్కారం చేయాలో తెలిసిన నాయకుడిగా తనను ఆదరించి గెలిపించాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ గా రెండేండ్లు ప్రజలకు 24 గంటలు అందుబా టులో ఉండి చేసిన సేవలను గుర్తు చేశారు. యువతకు, మహిళలకు, సంఘాల అభివృద్ధి కొరకు తాను ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, తనకు మరో అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. సమస్యలు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి ఫోన్ లిఫ్ట్ చేసే నాయకులను గుర్తించాలని, మాటలు చెప్పి పబ్బం గడుపుకునే వారిని దూరం ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా శివ గల్లితో పాటు తొమ్మిదో వార్డు లో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బాల్కొం డ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునిల్ కుమార్ సహకారంతో తొమ్మిదో వార్డు ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. ఆయన వెంట శివ గల్లీ యువకులు, మహిళలు ఉన్నారు.

# ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

**సూర్య వేల్పూర్**




బుధవారం ఉదయం 3 గంటల సమయంలో భీమ్గల్ కప్పల వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రక్టర్లను వేల్పూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టుకున్నట్లు ఎస్సై సంజీవ్ తెలిపారు .పట్టు కున్న ట్రాక్టర్ల ను పోలీస్ స్టేషన్లకు తరలించి డ్రైవర్లపై మరియు యజమానుల పైన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ప్రజలు ఎవరికైనా అవసరం ఉంటే ప్రభుత్వం వారు నూతనంగా తీసుకువచ్చిన మన ఇసుక వాహనము అనే పథకం ద్వారా ఆన్లైన్లో అప్లై చేసుకుని తక్కువ ధరకే ఇసుకను అధికారికంగా పొందవల సిందిగా తెలియజేశారు. అక్రమంగా ఇసుకను తరలించినట్లయితే చట్టరీత్యా చర్యలు తప్పవు అని హెచ్చరించారు.

# క్యాన్సర్ పై అవగహన

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండలంలోని ప్రాథ మీక ఆరోగ్య కేంద్రంలో వివిధ గ్రామంలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాల్లో బుధువారం క్యాన్సర్ పై ప్రజలకు అవగహన కల్పించడం జరిగిందని ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హిమబిందు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దుమాపణం,రెడీయేషన్,ఇన్ఫెక్షన్,అధిక కొలస్ట్రాల్,ఇది శరీరంలోని అని యంత్రత వలన వస్తుందని అన్నారు. బరువు తగ్గుదల శరీరంలో గడ్డలు, రక్త స్రావం,రక్తపు మూత్రం,శ్వస తీసుకోవడంలో ఇబ్బంది క్యాన్సర్ కారణా లని పేర్కొన్నారు. ముఖ్యంగా స్త్రీ లలో యుటరస్,బ్రెస్ట్,గొంతు మొదలైనవి అధికంగా వస్తాయని ఎన్సిడి ప్రోగ్రాంలో డాక్టర్ వద్దకు వచ్చి పరీక్షలు చేహించుకొని ముందు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యం కాపాడుకోవాల న్నారు. గుట్కా,జర్థ, దూమపాణం లాంటివికి దూరంగా ఉండాలిని సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ సిహెచ్ఓ ఠాగూర్,సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి,పర్యవేక్షకురాలు చంద్రకళ,ఎంఎల్ఎచ్పి వెంకట్,రాజేశ్వరి,ఎలజిబిత్,ఆశ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాల పరిశీలన

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలంలోని గుడి తండా గ్రామంలో బుధవారం ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మిస్తున్న ఇళ్లను ఎంపీడీవో బాల కృష్ణ సందర్శించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించి, లబ్ధిదారులతో మాట్లాడి వారి సమస్య లను తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణం నాణ్యతగా, ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అర్హులైన పేద కుటు ంబాలకు ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా సొంత గృహం అందించ డమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

# ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - TUCI పిలుపు

**సూర్య ఇందూర్:**

ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (TUCI) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12 న జరిగే దేశవ్యాప్త సమ్మె పోస్టర్లను కోటగల్లి, శ్రామిక భవన్ వద్ద ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా TUCI జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ గత 12 సంవత్సరాల నరేంద్ర మోడీ ప్రభుత్వ పాలనలో కార్మికుల జీవన ప్రమాణాలు పడిపోయాయన్నారు. అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగినాయని, కానీ కార్మికుల వేతనాలు పెరగలేదన్నారు. కార్మికులకు




ఉద్యోగ, ఆరోగ్య భద్రత కరువైందన్నారు. మోడీ ప్రభుత్వం అవలంబించిన కార్పోరేట్ కంపెనీల అనుకూల, కార్మిక వ్యతిరేక విధానాలే ఇందుకు కారణమన్నారు. మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా, పనిగంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో జిల్లాలోని కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్ నాయకులు విటల్, సాయిబాబా, గంగాధర్, మనోజ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జాయింట్ డైరెక్టర్ గంగాధరయ్య

**సూర్య నవీపేట్**



రాష్ట్రంలో పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని ఆయన అన్నారు. మండలంలో గల ఫకీరాబాద్, మట్టయ్య ఫారం గ్రామాలలో బుధవారం ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు గాలికుంట వ్యాధి నివారణ టీకాలు, గర్భకోశ చికిత్స, ప్రకృతి గర్భధారణ, నట్టల నివారణకు సంబంధించి చికిత్స అందించారు. ఈ సందర్భంగా కోరుట్ల యూనివర్సిటీ ప్రొఫెసర్ మాట్లాడుతూ. ఈ శిబిరాలలో గాలికుంట వ్యాధి నివారణ టీకాలు, ఉచిత చికిత్స, గర్భకోశ పరీక్షలు, నట్టల నివారణ మందులు అందించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పశువుల ఆరోగ్యాన్ని సంరక్షించడని కి, రాష్ట్ర ప్రభుత్వం సంచార పశు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రైతులు తమ పశువుల ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉంటూ స్థానిక పశువైద్యులను సంప్రదించి, ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాబు సింగ్, పివి నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, జిల్లా సర్జన్ హన్మంత్ రెడ్డి, డాక్టర్ రావు, డాక్టర్ నరేందర్, డాక్టర్ నితీష్, డాక్టర్ రతన్, ఉప సర్పంచ్ సంతోష్ తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి మాజీ ఎమ్మెల్యే హన్మశీత్ షిండే

**సూర్య నిజాంసాగం**



బిచ్కుంద మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే అన్నారు. బుధవారం బిచ్కుంద మండల కేంద్రంలో మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. పట్టణంలో ప్రధాన వీధుల గుండా తిరుగుతూ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు.తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశాను అన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా కలిసికట్టుగా పని చేసి పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మున్సిపాలిటీ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం పట్టణ అధ్యక్షుడుగా చేపూరి పోశెట్టి

**సూర్య లింగంపేట్**



లింగంపేట్ పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడుగా చేపూరి పోశెట్టిని ఎకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగిందని మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు గుండా బాలకిషన్ తెలిపారు. బుధువారం మండల కేంద్రంలోని మున్నూరు సంఘం భవనంలో మున్నూరు కాపు సమావేశం నిర్వహించామన్నారు.ఇట్టి సమావేశంలో మున్నూరు కాపు లింగంపేట్ పట్టణ కార్యావర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని పేర్కొన్నారు. మున్నూరు కాపు పట్టణ ఉపాధ్యక్షుడుగా చిలమంతులు నరేష్, కోశాధికారిగా బర్ల చందు,కార్యదర్శిగా ఆకుల ఆనంద్,సలహాదారులుగా ఆవుల మనోహర్, గుండా ప్రభాకర్,ఆవుల అశోక్,ఆకులు సత్యం,బాజా కిషన్, చిలమంతుల నర్సింలు లను ఏకగ్రీవముగా ఎన్నుకోవడం జరిగిందా న్నారు.అనంతరం నూతన కార్యావర్గాన్ని శాలువలతొ ఘనంగా సత్కరిం చడం జరిగిందన్నారు.ఈ కార్యక్రంలో పట్టణ మున్నూరు కాపు పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

# పిట్లం పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన కామారెడ్డి జిల్లా ఎస్పీ

## - విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు

**సూర్య పిట్లం**



పిట్లం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, పిట్లం పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మాట్లాడి, రోల్ కాల్ ప్రాముఖ్యతను తెలియజేస్తూ వారు నిర్వహిస్తున్న విధులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో జరుగుతున్న ఆర్థిక నేరాలు, దొంగతనాల పై సమీక్ష నిర్వహించి, నేరాల నివారణకు విజిబుల్ పోలీసింగ్, గ్రామాల్లో గస్తీ పెంచాలని ఎస్ఐ వెంకట్రావు కు సూచించారు. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బందికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కుని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో ఎవరైనా సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు అన్నారు. ప్రతి ఒక్కరు విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా ఎస్పీ తోపాటు బాన్సువాడ డి.ఎస్.పి విట్టల్ రెడ్డి, పిట్లం ఎస్సై వెంకట్రావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**



కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండల కేంద్రంలోని గొల్లపల్లి ఫీడర్ కు సంబంధించిన విద్యుత్ మరమ్మత్తుల నిమిత్తం ప్రైవేటు వ్యక్తి కాటం రవి (40) ఎస్ ఎస్ 09 నంబర్ గల ట్రాన్స్ఫారంలో సమస్యలు తలెత్తడంతో అధికారుల ఆదేశాలతో ట్రాన్స్ఫార్మర్ వద్ద స్తంభం వద్ద మర మ్మత్తులు చేస్తున్నప్పుడు కరెంట్ షాక్ తలిగి అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని బాధితునికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బాధితునికి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయమై విద్యుత్ అధికారులకు సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ఈ విషయమే ఉన్నతాధికారులకు నివేదికలు పంపించారు. సంఘటన స్థలానికి రామారెడ్డి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 42వ డివిజన్ అభివృద్ధికి కృషి చేస్తా

## - కాంగ్రెస్ అభ్యర్థి కేశ మహేష్

**సూర్య ఇందూరు**



నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రచారం జోరుగా సాగుతోంది.అభ్యర్థులు ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఇందులో భాగంగా 42వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కేశ మహేష్ ఇంటింటి ప్రచారం చేశారు. ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీ నుండి నాకు ఓటు వేయాలని అభ్యర్థించారు.నన్ను గెలిపిస్తే డివిజన్ అభివృద్ధికి సయశక్తులా పనిచేస్తానని వివరించారు.42వ డివిజన్ ను అందరి సహకారంతో అభివృద్ధి చేస్తామని కేశ మహేష్ హామీ ఇచ్చారు.ముఖ్యమంత్రి,టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సహకారం తీసుకొని డివిజన్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయిస్తానని తెలిపారు.కాంగ్రెస్ తోనే నగరం అభివృద్ధి సాధ్యమని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్టం లోని పేదలకు మహిళలకు ఎంతో మేలు చేస్తుందన్నారు.ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల కోసం అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నాయకత్వంలో మరింత అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

# కూతురుని హత్య చేసిన తండ్రికి జీవితఖైదు

**సూర్య బాల్కొండ / మెండోరా**

కూతురుని చంపినా కసాయి తండ్రి కి జీవిత ఖైది విధించినట్లు ఎస్సై సువాసిని సూచించారు. పోలీసులు వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి మెండోరా మండలం బుస్సాపూర్ గ్రామానికి చెందిన కాశీరాం అనే వ్యక్తి తన కూతురు గత 2023 సంవత్సరాల క్రితం చంపిన కేసు విచారణ చెయ్యగా బుధవారం రోజున నిందితుని కోర్టు లో ఛార్జ్ షీట్ దాఖలు చేయగా పీపీ లు అయిన .బి. వసంత్ మరియు ఆర్.దయాకర్ గౌడ్ సాక్ష్యులను కోర్టులో ప్రవేశపెట్టి నేరం రుజువు చేయడంతో నిందుతునికి ఎస్సి ఎస్టీ పో ఆక్ట్ కమ్ ల్ అడిషనల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి శ్రీ టీ శ్రీనివాస్ నిజామాబాద్ నిందుతునికి జీవిత ఖేది మరియు 2000 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సై సుహాసిని తెలిపారు.కోర్టులో సాక్ష్యులను ప్రవేశపెట్టడం లో సహకరించిన కోర్టు డ్యూటీ అధికారిఎస్ .రాజు ను మెండోరా ఎస్సై ఎస్సై సుహాసిని అభినందించారు.

# వేసవి లో నీటి కొరత నివారణ కు ప్రత్యామ్నాయలపై చర్చ

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలంని జలాల్పూర్ గ్రామంలో సర్పంచ్ గుండేటి మోహన్ రెడ్డి అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు, రాబోయే వేసవిలో నీటి కొరత ఏర్పడకుండా ప్రత్యన్మయ ఏర్పాట్లు, డ్రింకింగ్ వాటర్ పై ప్రత్యేక నిర్వహణపై చర్చించారు, గ్రామ తాగు నీటి ట్యాంక్, చేతి బోర్ పంపులు, మోటర్ లను పరిశీలించరు, మండల పంచాయతీ అధికారి గంగమోహన్ మండలం మిషన్ భగీరథ ఏఈ వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ కార్యదర్శి దేవేందర్ , గ్రామ ఉప సర్పంచ్ మూగబోజన్న గ్రామ పాలకవర్గ సభ్యులు సుద్ధపల్లి గంగుబాయి, పేటల గంగుబాయి, ఉల్లెంగ లక్ష్మి గుండు రాజేందర్ రాటం సాగర్ ఎంబరి నాగేష్, కుంట శేఖర్, ఫీల్డ్ అసిస్టెంట్ అనిల్ కారోబార్ వేణుగోపాల్ గ్రామపంచాయతీ సిబ్బంది ప్రదీప్ అంగన్వాడీలు పద్మావతి, పుష్పలత మహిళా సంఘం వి ఓ ఏ సుప్రియ, లైన్మెన్ నరేందర్ గ్రామంలోని తదితరులు పాల్గొన్నారు.

# కుష్టు వ్యాధిని సమూలంగా నిర్మూలించాలి

## - గ్రంథాలయ సంస్థ చైర్మన్

**సూర్య- బిక్కనూర్**



కుష్టు వ్యాధిని సమూలంగా మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చెప్పారు. బుధవారం మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం వద్ద ఆరోగ్య సిబ్బంది నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపించవద్దని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ చేపూరి రాణి రాజు, ఉప సర్పంచ్ వినోద్ గౌడ్, విడిసి అధ్యక్షుడు మద్ది సూర్యకాంత్ రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ నాగర్తి రమేష్ రెడ్డి, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు, పంచాయతీ సెక్రెటరీ శ్యామ్, ఉపాధ్యాయులు, ఐకెపి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.